విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

యుజిసి జర్నల్ లో ప్రకాశం ప్రొఫెసర్ పత్ర ప్రచురణ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్కె దస్తగిరి బాషా యుజిసి కేర్ (గ్రూప్-1 జర్నల్ లో చోటు దక్కించుకొని అరుదైన గౌరవం పొందారు. ఫార్మా షూటికల్ కంపెనీలపై ఆయా ఉద్యోగుల నుండి అభిప్రాయ సేకరణ చేసి విశ్లేషణ పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు శనివారం ఆయన యూని వర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూ.జీ.సీ) ఆయనకు సర్టిఫికెట్ ఆఫ్ పబ్లికేషన్ ప్రదానం చేసింది. ఎంబీఏ విభాగధిపతిగా డాక్టర్ దస్తగిరి రూపొందించిన పత్రం యూజీసీ జనరల్ లో ప్రచురిత కావడం తమకెంతో హర్షదా యకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. పలు ఫార్మా షూటికల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆన్ లైన్ ద్వారా ఒక ప్రశ్న పత్రాన్ని పంపించి అభిప్రాయ సేకరణ చేసినట్లు డాక్టర్ దస్తగిరి వివరిం చారు. టెక్నాలజీ ఆధునికత యాజమాన్య విధానాలు తదితర అంశాలపై అభిప్రాయ సేకరణ జరిపి విశ్లేషణ పత్రాన్ని రూపొందించానని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే. విజయ శ్రీనివాస్ జర్నల్స్ లో విశ్లేషణ పత్రాల ప్రచురితం సాధించిన వారికి ప్రత్యేక గుర్తింపును ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, ఎం.బీ.ఏ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.ఎల్ పావని దస్తగిరిని అభినందించారు.

415 రోజులకు చేరుకున్న అన్నదానం

- పేదవారి కడుపు నింపడమే లక్ష్యం
- జనసేన నేత సిద్దు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో 415 రోజులుగా పవనన్న అన్నబండి ద్వారా జనసేన పార్టీ నాయకులు సిద్దు పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఆశయంతో ప్రతి పేదవాడు కడుపు నింపాలనే ఆలోచనతో 415 రోజులుగా భోజనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వైద్యం కోసం కావలి పట్టణానికి వచ్చే ప్రతి పేదవారి ఆకలి తీర్చాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం ప్రారంభించానని, ప్రభుత్వా లు పేదలకు ఉచితంగా భోజనం అందించే వరకు ఈ అన్నం పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తానని చెప్పారు. ప్రతి యువకుడు సిద్దుని స్పూర్తిగా తీసుకోవాలని జనసేన నాయకుడు తోట వెంకట శేషయ్య యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, విద్యార్థి నాయకులు విజయ్, తోట సాయి, సురేష్, సాయి కుమార్, విజయ్ కృష్ణ, శ్రీహరి, సాయి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి వస్తుంటే నేతలు, కార్యకర్తలు పరార్ !

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గానికి చెందిన ఒక పార్టి ఇంచార్జి వస్తుంటే ఆ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు భయభ్రాంతులకు గురై పారిపోతున్నారు. పార్టీలో ఉన్నవారిపై లేనిపోనివి చెప్పి 2019 ఎన్నికల తరువాత ఇంచార్జి పదవి సాధించిన ఈయన హైదరాబాద్ లో చిన్నపాటి వ్యాపారం చేసుకుంటూ ఉన్నాడు. అమావాస్య, పౌర్ణమిలకు ఒకసారి వచ్చి వెళ్లే ఈయన ఖర్చులన్నీ స్థానిక నేతలు, కార్యకర్తలే భరించాలి. మూడు సంవత్సరాలుగా అన్నీ భరించిన వారు ప్రస్తుతం పారిపోయారు. గత కొంత కాలంగా ఎవ్వరూ అందుబాటులో ఉండకపోవడంతో అదే సామాజిక వర్గానికి చెందిన కొంచెం స్తోమత ఉన్న వారిని, షాపు యజమానులను ఇంచార్జి పేరుతో పరిచయం చేసుకొని, మాయమాటలు చెప్పడం, వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో వసూలు చేసుకొని చెల్లని చెక్కులను వారికి అంటగట్టడం మొదలు పెట్టాడు. పట్టణంలోని ఒక ఫర్నిచర్ షాపు యజమాని నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఎప్పటికి ఇస్తావన్న ప్రశ్నకు సరైన సమాధానం లభించలేదు. బ్యాంకులో వేసిన చెక్ బౌన్స్ అయినదని తెలిపినప్పటికీ, రేపు మాపు అంటూ రోజులు గడుపుతూ 9 నెలలు చేశాడని, బిడ్డల మీద ప్రమాణం కూడా చేశాడని ఆ షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆయన దిగిన హెటల్స్ బిల్స్ కూడా భారీగా చెల్లించాల్సి ఉంది. ఇలాంటి వ్యక్తి ఇన్చార్జిగా ఉంటే పార్టీలో ఎవ్వరూ మిగలరని, ఆ పార్టీ అధినేత రాబోయే 25 సంవత్సరాలు అంటూ గొప్పగా చెబుతుంటే ఇక్కడ మాత్రం అందినకాడికి దోచుకోవడం చేస్తున్నారని ఆయన బాధితులు వాపోతున్నారు. పార్టీ లోని ముఖ్యమైన వ్యక్తికి ఈయన హైదరాబాద్ లో గృహోపకరణాలు అందిస్తూ, ఇంచార్జి పదవి సాధించాడని, ఆయన అండతో ఇక్కడ దోచుకుంటున్నారని, వెంటనే ఇలాంటి వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బాధితులు కోరుతున్నారు.

నేర కేసులపై ఎస్పీ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లాలో చోటు చేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్షించారు. ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందేలా మెలగాలని, సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, న్యాయశాఖ, రెవెన్యూ, పోలీసు ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో సమిష్టిగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలని ఆదేశించారు. రానున్న రోజులు కూడా మరింత సవాళ్లతో కూడుకున్నవే అని, గ్రామాలలో బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై చైతన్యం తీసుకురావాలన్నారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్‌ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో ముద్దాయిలకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలన్నారు. దర్యాప్తు అధికారి ప్రతి కేసును ఒక కొత్త సవాలుగా స్వీకరించి దర్యాప్తు చేయాలి. విచారణ అధికారి, కోర్ట్ కానిస్టేబుల్, కోర్టు, పిర్యాదు దారులు అందరు తమ కర్తవ్యాన్ని పూర్తిగా నిర్వర్తించినప్పుడే నేరస్తులకు ఖచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. ఎన్‌డిపిఎస్ పాత కేసులలో శిక్ష అనుభవించి జైలు నుండి విడుదలై యాక్టివ్ గా ఉన్న నేరస్తులను మళ్లీ అరెస్టు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా దారులు, విక్రేతలు, వినియోగదారుల గుర్తించి పూర్తి నెట్వర్క్ ను ఛేదించాలి. పదేపదే అదే నేరానికి పాల్పడే నేరస్తులపై పీడీ యాక్టు ప్రయోగం, అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ప్రోస్కో రేప్ కేసులు, డెకాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 క్రైమ్ పిసి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్, ఎన్‌డిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడి ఫైల్స్‌ను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, సైబర్ నేరాలు, ఎల్‌హెచ్‌ఎంఎస్, దిశ యాప్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. గత మాసంలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించి ఎస్పీ అభినందించారు. ఈ సమావేశం నందు డిషనల్ యస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్),(ఎఆర్) లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పాఠాలలో పంతులు.. ఆటల్లో చిన రాములు..

- అయ్యోరు బడికి ఒక్కరు ఉంటే చాలు అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర -జలదంకి: విద్యార్థులకు అర్థం అయ్యేలా కథలాగా పాఠాలు చెప్పడంలో బడి పంతు లు, వారి ఆరోగ్యం కోసం ఆటలు ఆడించడంలో పిఈటి మాస్టర్ మానసిక ఉల్లాసం కోసం ఆట పాటలతో వారిలో తను కూడా ఒక చిన్నారి లా మెలిగే చిన రాములు పేరుకు తగ్గట్టే ఉపాధ్యాయ వృత్తిలో తన విలక్షణతను చాటుకుంటున్నాడు. నిశ్వార్ధ సేవలకు నిదర్శనం ఆయన, అందుకే ఇలాంటి ఉపాధ్యాయుడు పాఠశాలకు ఒక్కరుంటే చాలు అంటున్నారు విద్యార్థు లు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు. విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా వారి క్రమశిక్షణ లోను ఎంతో శ్రద్ధ వహిస్తూ తన ప్రత్యేకతను చాటు కుంటున్నాడు. విద్యార్థులకు బడి విష యంలో అవసరమైన ప్రతి పనిలోనూ తన వంతు సహాయ సహకారం ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ విద్యార్థులకు ఇచ్చే పాఠ్యపుస్తకాలు చినిగి పోకూడదన్న సదుద్దేశంతో తన సొంత డబ్బులు వెచ్చించి తనే స్వయంగా అట్టలు వేసి ఇవ్వటమే ఆయన సేవా నీరతకి నిదర్శనం. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పాఠాలు చెప్పే ఈ పంతులు ఎక్కడ పని చేసిన ఇలాగే నడుచుకుంటారని అక్కడి వారు చెప్పు కుంటూ ఉంటారు. మొదటిలో ఈయన కొండాపురం మండలం సాయి పేట లోను, జలదంకి లో 8వ తరగతి వరకు సబ్జెక్ట్ టీచర్ గాను, తరువాత కొండాపురం మండలం కొమ్ము పాలెం లోను, తదనంతరం జలదంకి మండలం లోని అన్నవరం ఎస్సీ కాలనీలోని ఎంపీ యూపీ స్కూల్లో 1,2 తరగతుల విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారు. ఈయన గురించి ఈయన పని చేసిన ,పని చేస్తున్న చోట విద్యార్థులను ప్రశ్నిస్తే చిన రాములు సార్ అంటే మాకెంతో ఇష్టం అని ముక్తకంఠంతో చెబుతారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే ముద్దని ఆ చిన్నారులు పలుకుతుంటారు. ఈయన పనిచేసి బదిలీ అయిన చోటల్లా విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సైతం చెమర్చిన కళ్ళతో వీడ్కోలు పలికిన సందర్భాలు ఉన్నాయి. తమ కుటుం బంలోని వ్యక్తి సుదూర ప్రాంతాలకు వెళ్తున్న భావన వారి కళ్లలో మాటల్లో కనిపిస్తుంది. ఈ కారణం గానే ఇలాంటి అయ్యోరు ఊరికి ఒక్కరుంటే చాలని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుం టారు. ఈయన తరగతి గదిలో సులభంగా విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధిస్తారు. ఈయన వృత్తి బోధన అయినప్పటికీ ప్రవృత్తి మాత్రం నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వడం. పగలల్లా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తాడు. సాయంత్రం వేళ సెలవు దినాలలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఉచిత శిక్షణ ఇస్తారు. వారికి అవసరమైన మెటీరియలును తయారుచేసి ఇస్తుం టారు. పేదరికం పోవాలన్నా, అసమానతలు తొలగా లన్నా, నిరుద్యోగితను తరిమి కొట్టాలన్న ,విద్య ఒక్కటే ఏకైక మార్గం అని చిన రాములు అంటారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అని పేర్కొంటారు. బాల్యంలో అలవడే క్రమ శిక్షణే విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తుంది అంటారు. ఏ లక్ష్యాన్నైనా అధిగమించగలిగే సమర్థతతో పాటు ఆత్మస్థైర్యం మెండుగా ఉంటుందన్నారు .ఇదంతా నా బాల్యంలో నా గురువులు నేర్పిందే తను నేర్పుతున్నానన్నారు. ఇందులో తన గొప్పేమి లేదంటూ, పేదరికంలో ఉన్న నేను ఈ స్థాయికి రావడానికి అంతా నా గురువుల దయ అంటారు. ఇతరులకు సాయం చేయడమే ఈ భూమి మీద మానవ జీవిత లక్ష్యం అంటారు. ప్రతి వ్యక్తి జీవితమే ఒక పాఠ్యపుస్తకం అని అంటారు. సంకల్పశక్తి ఒక్కటే మన బాధ్యతలను నడి పిస్తుందంటారు. విద్యార్థులు అధిక సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయు లతోనే గడుపుతుం టారు. అందు వల్ల నైపుణ్యం, విజ్ఞానం ,సామా జిక బాధ్యత, వ్యక్తిగత జీవిత విలువలు, నడవడిక , సంస్కారం పిల్లలకు అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల కన్నా ఉపాధ్యాయుల దే అని ఆయన అంటారు.

నరసారెడ్డిపాలెంలో మహాశక్తి పర్యటన

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలం లోని క్రిష్టా రెడ్డిపాలెం పంచాయతీలోని నరసారెడ్డి పాలెంలో ఉదయగిరి నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాను సారం మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టా రెడ్డి ఆధ్వర్యంలో మహాశక్తి మహిళలు శనివారం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగు తూ మహా శక్తి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వ హిం చారు. గ్రామ మహిళ లతో రచ్చబండ కార్యక్ర మం నిర్వహించి బొల్లినేని నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు ప్రకటిం చిన మినీ మేనిఫెస్టో లో మహిళలకు ప్రకటించిన తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి నెలకు రూ.15 వేలు, ఆడ బిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీ కి నెలకు రూ.1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం వంటివి ఉన్న సౌలభ్యాలను గ్రామ మహిళలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చాగంటి జయరామిరెడ్డి, ఊసా మాల్యాద్రి, సర్పంచ్ వెంగపనాయుడు, బాబు, బొగ్గ వరపు వేణు, వింతా క్రిష్టా రెడ్డి, దగుమాటి బూసిరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్

- ఏఐఎస్ఎఫ్ 88వ వ్యవస్థాపక దినోత్సవంలో మాజీ జిల్లా నాయకులు కె.దయాశంకర్, వాటంబేటీ నాగేంద్ర, ఆదినారాయణ ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం జిల్లా మాజీ నాయకులు కె.దయాశంకర్, వాటంబేటీ నాగేంద్ర, ఆదినారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని సంతపేటలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ 88వ వ్యవస్థాపక దినోత్సవంను ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, విశాలాంధ్ర జిల్లా బ్యూరో దయాశంకర్ ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారథి, సూర్యుడు అస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. 'స్వాతంత్రం మా జన్మహక్కు'అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్ల లోనే పిడికిలి బిగించి1936 ఆగస్టు12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన ఏఐఎస్ఎఫ్ 87 సంవత్సరాలు పూర్తి చేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యా ర్థులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్.మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ నేపథ్యంలో 85 శాతం రిజర్వేషన్ల ప్రకారం కన్వీనర్ కోటాలో సీట్లు ఇవ్వాలని మిగిలిన 15 శాతాన్ని క్రీడారంగానికి , పోలీస్ అమరవీరుల విద్యార్థులకు, ఎన్‌సిసి రంగానికి కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూత న జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీ కరణ కార్పొరే టీకరణ, కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి పూర్తయిన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరియర్, నారా యణ గురు వంటి వారి జీవిత చరిత్రలను డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుం డి తొల గించి బ్రిటిష్ వారికి తొత్తు గా వ్యవహ రించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్ర ను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మత తత్వ భావజాలాన్ని నింపుతున్నారని అలాంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ విద్య వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటా లకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నాగేంద్ర, ఆదినారాయణ లు కేక్ కట్ చేసి విద్యార్థులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు నగర అధ్యక్షుడు శివవర్మ, జిల్లా సమితి సభ్యులు అక్షయ్, స్వరూప్, లీలాష్, ఆకాష్ నాయకులు వెంకటేష్, మౌళి, సాయి, జీవన్, కిరణ్,అజయ్ పాల్గొన్నారు. జిల్లాలో కందుకూరు, కోవూరు, ఆత్మకూరు, నెల్లూరు నగరం తదితర ప్రాంతాలలో ఘనంగా ఈఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ తెలిపారు.

వెంకటగిరి జాతరకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రతి ఏటా పండుగలా నిర్వహించే వెంకటగిరి జాతరకు ప్రత్యేక గుర్తింపు దక్కిందని తిరుపతి వైసీపీ జిల్లా అధ్యక్షు లు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో విడు దల చేసినట్లు తెలిపారు. వెంకటగిరిలో ప్రతిష్టాత్మ కంగా జరిగే పోలేరమ్మ జాతర కు దక్కిన గౌరవంగా దీన్ని భావిస్తు న్నట్లు వివరిం చారు. జీవో విడుదలపై నేదరు మల్లి రాంకు మార్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. 21 రోజుల క్రితం వెంకట గిరి లో నేతన్న నేస్తం నిధుల విడుదల సభలో భాగంగా వెంకటగిరి జాతర ను రాష్ట్ర పండుగగా గుర్తించా లని ప్రజలు, ప్రజాప్రతి నిధుల విజ్ఞప్తికి స్పందించి సీఎం జగన్ ఈమేరకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. వెంకటగిరిలో ప్రస్తు తం జరుగు తున్న పోలేరమ్మ జాతర ముగిసే నాటికి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు తెస్తామన్న మాటను నిలబెట్టుకున్నామని వివరించారు. జీవో నెంబర్ 390 ద్వారా వెంకటగిరి జాతరకు రాష్ట్ర గుర్తింపు దక్కిందని పేర్కొన్నారు.

చిన్నారులకు వస్త్రాలు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్ కు చెందిన గుండా పంతులు సతీష్ - సావిత్రి దంపతుల కుమారుడు బాల సాయి శ్రేయాస్ నాల్గవ పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు శనివారం నూతన వస్త్రాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యమ్ అజిత్ బాబు, యమ్ వి యస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ నేటి దాతలు గుండాపంతుల.సతీష్ - సావిత్రి వారి కుమారుడు బాల సాయి శ్రేయాస్ పుట్టినరోజును పేద పిల్లల మధ్య జరుపుకోవడం విశేషం అని తెలిపారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న బాల సాయి శ్రేయాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు గుండాపంతుల సతీష్, సావిత్రి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, దాత కుటుంబ సభ్యులు ప్రభాకరరావు, పాల్గొన్నారు.

23వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - కావలి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డు వెంగళరావు నగర్ లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శనివారం పర్యటిం చారు. ఆయనకు స్థానిక నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఊంజల్‌సేవ

- నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో శనివారం సందర్భంగా శ్రీవార్లకు ఉదయం 4 గంటలకు అభిషేకం, 10.30 గంటలకు కళ్యాణో త్సవం, సాయంత్రం 5.30 గంటలకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్యాల నడుమ సహస్రదీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలై న్ల ఏర్పాట్లు, మంచి నీటి సరఫరా, అన్నదానం, తదితర కార్యక్రమాలలో సహాయ కమిషనర్, కార్య నిర్వాహ ణాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. చెన్నై వాస్తవ్య లు అన్నడిశెట్టి మల్లికార్జున సతీమణి ప్రవీణ, స్వామి వారి నిత్యాన్న దాన పథకానికి మహారాజ పోషకులుగా ఆన్లైన్ ద్వారా ఒక లక్ష రూపాయలు విరాళంగా సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధ న రెడ్డి కి అందించారు. తగు రశీ దు అందించారు.

బాలకృష్ణ అభిమానిని పరామర్శించిన కాండ్ర

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగో లు మండలం విశ్వ నాథ రావుపేట మేజర్ పంచా యతీకి చెందిన కావలిడివిజన్ బాలకృష్ణ అభి మాన సంఘం నాయ కుడు భీమవరపు మ ధు ను కాం డ్ర యువనేస్తం వ్య వ స్థాపక అధ్య క్షుడు కాండ్ర సతీష్ నాయు డు శనివారం పరామర్శిం చారు. గత కొంతకాలంగా అనా రోగ్య కారణాల వల్ల ఇంటి వద్దనే ఉంటున్న మధును సతీష్ నాయుడు యువనేస్తం సభ్యులతో కలసి మధు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పిట్ల ప్రత్యూష్ , బత్తల రవిచంద్ర పాల్గొన్నారు.

తేలు కుట్టినదొంగలా సోమిరెడ్డి : వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు మాగుంట లేఔట్ లోని వైసీపీ జిల్లా పార్టీ ఆఫిస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకట శేషయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ ప్రసాద్ తదితరులు, సోమిరెడ్డి టిప్పర్ ప్రమాద ఘటనను డైవర్ట్ చేసేందుకు ఆపసోపాలు పడుతున్నాడు. టిప్పర్ ప్రమాదానికి మాజీ మంత్రి సోమిరెడ్డికి కుడి భుజం ఆయన అనుచరుడుగా వ్యవహరించే బుజ్జి నాయుడే ప్రధాన కారణం అన్నారు. బుజ్జి నాయుడని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేస్తే తన బొక్కలు, అవినీతి బయట పడుతుందని సోమిరెడ్డి తేలుకుట్టిన దొంగ లాగా తన బినామిని అజ్ఞాతంలోకి పంపించాడు. మట్టి తోలెందుకు అనుమతులు తీసుకున్నాడో లేదో తెలీదు గానీ తన అనుచరుడు, బినామీ బుజ్జి నాయుడును అడ్డం పెట్టుకుని మట్టి దందానడి పి అవినీతికి పాల్పడుతున్న ఘనుడు సోమిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకునే దమ్ము లేక.తన చెంచాలతో చేయిస్తు న్నాడన్నారు. టిప్పర్ ప్రమాదం, బుజ్జి నాయుడు తప్పించుకోవడం వంటివి సోమిరెడ్డి కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలో యే చిన్న ఘటన జరిగినా కలెక్టర్ దగ్గరికి పరిగెత్తే సోమిరెడ్డి ఈఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. నిద్ర లేస్తే అబద్ధాలుచెప్పుకుని బతికే సోమి రెడ్డి అబద్ధాన్ని నిజం చెయ్యాలని చూస్తూ నవ్వుల పాలు అవుతు న్నాడు. ముందు అబద్ధం పుట్టితర్వాత సోమిరెడ్డిపుట్టాడన్నారు. టిడిపి నేతలే గ్రామాల్లో చెప్పుకుంటున్నారు.. పోలీసుల విచారణలో తన పేరు చెప్పొద్దని.నువ్వు బుజ్జి నాయుడు ప్రాధేయ పడిన మాట వాస్తవం కాదా..?బుజ్జి నాయుడు ఆయన బినామీ కాకపోతే మేము అడిగి న ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. వెంకటాచలం పోలీస్ స్టేషన్ ఎదుట తాము ఆందోళన చేసిన తర్వాత అల్లిపురంలోని తన ఇంట్లో ఉన్న బుజ్జి నాయుడిని హైద్రాబాద్ కి పంపాడు.. ఇది వాస్తవ మా కాదా సోమిరెడ్డి చెప్పాలి.దెయ్యాలు వేదాలు వల్లించునట్లుగా. నువ్వే అవినీతికి పాల్పడి. మా మీద నిందలు వేస్తావా? సోమిరెడ్డి ఇప్పటికే ఐదుసార్లు ఓడిపోయినా ప్రజా క్షేత్రంలో ఉన్న సోమిరెడ్డి.. తనపై ఆరోపణలు, అభియోగాలుపై సమాధానం చెప్పుకోవాలన్నారు.

కనుపూరు చెరువు తవ్వేస్తున్న కాకాని: మాజీ మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: గతనాలుగేళ్లుగా కనుపూరు చెరువులో గ్రావెల్, మట్టిని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అమ్ముకుని సొమ్ము చేసు కుంటున్నాడన్న విషయం అందరికీ తెలిసిందేనని టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి తెలిపారు. శనివారం రచ్చ బండ కార్యక్రమాన్ని మండలంలోని మామి డిపూడి పంచాయతీలో నిర్వహిం చారు. పంచా యతీ పరిధిలోని గ్రామం, గిరిజన కాలనీ, హరిజనవాడ, అరుంధతి వాడ, గిజన కాలనీలో రచ్చబండ నిర్వహిం చారు. రచ్చబండ కు హాజరైన వివిధ వర్గాల వారిని ఆయా రంగాలలో ప్రభుత్వం చేపడు తున్న వ్యతిరేక విధా నాలను వారి ద్వారానే అడిగి తెలు సుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ మంత్రికి ఇరిగేషన్ ఎస్‌సి అను మ తులు ఇస్తే అధికార పార్టీకి చెందిన టిప్పర్లు లేఔట్ల కు తోలుకొని ప్రతి రోజు వచ్చి న కలెక్షన్లు తీసుకెళ్లి మంత్రి కి అప్పగిస్తు న్నారు. అయితే తమ పార్టీకి చెందిన ఓ వ్యక్తి బాడుగకై ఒక టిప్పర్ పెట్టు కున్నందుకు అది ప్రమాదా నికి గురైందని ఆ మట్టి తానే తాగుతు న్నానని తనపై ఫిర్యాదు చేయడం ప్రజలు గమనిస్తు న్నారన్నారు. గతం లో కూడా తనకు విదేశాల్లో ఆస్తులు ఉన్నాయని తప్పుడు డాక్యు మెం ట్లు సృష్టించి తనపై ఆరోపణ లు చేసి నేటికీ కోర్టుల చుట్టూ తిరుగు తున్నాడని తెలిపారు. టిడిపి అనేక సంక్షేమ పథ కాలను ఎన్నికల మేనిఫె స్టోలో ప్రకటించిందని వారిని కచ్చితం గా అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షు లు, కార్యదర్శి పలం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లి కార్జున యాదవ్, నాయకులు మాచి రెడ్డి శ్రీధర్ రెడ్డి, రాపూరు హరిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మున్రెడ్డి, కాంతారావు, శోభన్, నక్క మోహన్ రావు, రవి, ఆలూరు విష్ణువర్ధన్ రావు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L05005AP1990PLC011276
రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ పిన్-524 002
ఫోన్: 0861-2331727, ఇమెయిల్: cs@sharatindustries.com, వెబ్‌సైట్ : www.sharatindustries.com

30 జూన్, 2023 తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సంగ్రహం
మొత్తం వెరసి రూ.లక్షలలో (షేర్ డేటా కాకుండా)

క్ర. సం.	వివరాలు	స్టాండలోన్: 3నెలల ముగింపు 30/06/2023	స్టాండలోన్: గత సంవత్సరంలో సరిపోలిన 3నెలల ముగింపు 30/06/2022	కన్సాలిడేటెడ్: 3నెలల ముగింపు 30/06/2023	కన్సాలిడేటెడ్: గత సంవత్సరంలో సరిపోలిన 3నెలల ముగింపు 30/06/2022
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	8,007.15	8,780.98	8,007.15	8,780.98
2	మొత్తం ఖర్చులు	7,757.99	8,406.85	7,757.99	8,406.85
3	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం (పన్నుకు ముందు, ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌లు, అసోసియేట్ లాభం యొక్క వాటా/(నష్టం))	249.16	374.13	249.16	374.13
4	ఈ కాలానికి పన్ను తర్వాత నికర లాభం (పన్ను తర్వాత ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌లు, అసోసియేట్ లాభం యొక్క వాటా/(నష్టం))	179.84	270.05	179.84	270.05
5	ఈ కాలానికి మొత్తంగా సమగ్ర ఆదాయం [ఈకాలాని (పన్నుతర్వాత)కి కలిగియున్న లాభం మరియు ఇతరత్రా సమగ్ర ఆదాయం] (పన్ను తర్వాత)	179.84	270.05	179.84	270.05
6	ఈక్విటీ వాటా మూలధనం	2,391.25	2,391.25	2,391.25	2,391.25
7	పునర్ మూల్యాంకన నిల్వ మినహాయించి ఇతర ఈక్విటీ	--	--	--	--
8	ముఖ విలువ రూ.10 చొప్పున ఒక్కో వాటాకు ఆర్జనలు				
	మౌలిక మరియు డైల్యూటెడ్ అయిన ఇపిఎస్ రూ.లలో	0.75	1.13	0.75	1.13

గమనిక: ఎ) పైన పేర్కొన్నబడినది సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 కింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేసిన 30 జూన్ 2023తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సవివరమైన స్వరూపానికి సంగ్రహరూపం. 30 జూన్ 2023తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి స్వరూపం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్‌ఇ లిమిటెడ్ (www.bseindia.com) లో లభ్యమగును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sharatindustries.com లో చూడవచ్చును.

సం/-
ఎస్.ప్రసాద్ రెడ్డి సబ్బెళ్ల
మేనేజింగ్ డైరెక్టర్
(డిఐఎన్ : 00069094)

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 12 ఆగస్టు, 2023

ఎమ్మెల్సీ చొరవతో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు పట్టణంలోని లక్ష్మీపురంలో విద్యుత్ కు సంబంధించిన ఇబ్బంది లతో స్థానిక ప్రజలు సమస్యలు ఎదు ర్కొంటుండగా రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్‌కు విన్న వించుకున్నారు. ఆయన లక్ష్మీపురం వాసుల బాధలను ప్రత్యక్షంగా తిల కించారు. లక్ష్మీపురంలో ఎదురైన విద్యుత్ సమస్యలన్నిటిని విద్యుత్ అధి కారులకు తెలిపారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు లక్ష్మీపురం లోని విద్యుత్‌కి సంబంధించిన అన్ని లోటు పాటులను సరిచేశారు. దీంతో లక్ష్మీపు రం వాసులు, యువత స్థానికులు ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్‌కి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ చైర్మన్ గా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ లో మొత్తం 124 సంఘాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇందులో 26 సంఘా లు ప్రభుత్వ గుర్తింపు పొంది ఉన్నాయి. ఇందులో 84 సంఘా లు ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో కూడిన సంఘాలు గా ఉన్నాయి. కాంట్రాక్ట్ , పార్ట్ టైం ఉద్యోగులతో కూడిన సంఘా లు 26 ఉండగా ఔట్సోర్సింగ్ ఉద్యో గులతో కూడా 14.. సంఘా లు ఉన్నాయి. వీటన్నింటికీ కాకర్ల వెంకటరామిరెడ్డి రాష్ట్రచైర్మన్ గా ఎన్నికయ్యారు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర గౌరవ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ రెడ్డికి పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉద్యోగు లు అభినందనలు తెలిపారు.

హైవే రోడ్డు పనులు పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ శివారులో జరుగుతున్న నేషనల్ హైవే పనులను సీపీఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, కందుకూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బి సురేష్ బాబు బృందం పరిశీలిం చింది. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ నాయకులు వెంకయ్య మాట్లాడుతూ హైవే రోడ్డు పనులు నాణ్యతతో నడుస్తున్నాయా? లేదా ..? బాధిత రైతులకు నష్ట పరిహారం అందించారా..లేదా? అక్కడ వర్కర్లని అడిగి తెలుసుకున్నారు. చెర్లోపాలెం హైవే రోడ్డు పనుల నుండే ఓ వీ రోడ్‌లో కలిసే వరకు పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందం మోహన్, వెంకటేశ్వర్లు, సుభాన్ పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా చిన్నారి తిరుమల కాలినడకలో మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తిరుమల నడక మార్గంలో చిరుత దాడిలో లక్షిత (8) మృతి చెందింది. నెల్లూరు నగరం సమీపంలోని పోతిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దినేష్, శశికళ దంపతులు కుమార్తె లక్షితతో పాటు సుమారు పది మందితో బృందంగా తిరుమలకు బయల్దేరారు. శుక్రవారం రాత్రి 7.30 గంటల సమ యంలో బృందం నుంచి బాలిక తప్పిపోయింది. అప్పటికే రెండు మూడు సార్లు బృందానికి దూరంగా నడుస్తున్న బాలికను గమనించి హెకర్లు బృందాన్ని హెచ్చరించారు. 7.30 గంటలకు బాలిక తమతో లేదని గుర్తించిన తల్లిదండ్రులు పరిసరాల్లో గాలించినా కనిపించలేదు. 10.30 గంటలకు వైర్ లెస్ సెట్ ద్వారా తిరుమల 2 టోన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. హుటాహుటిన పోలీసులు వచ్చి గాలించారు. అయినా బాలిక దొరకలేదు. తెల్లవారు జామున మరో సారి గాలించిన పోలీసులకు అలిపిరి నడక మార్గంలో లక్ష్మి నరసిం హస్వామి ఆలయానికి సమీపంలో బాలిక మృత దేహం లభించింది. సగానికి పైగా శరీరాన్ని జంతువులు తినేసినట్లు పోలీసులు

గుర్తించారు. చిరుత పులే దాడి చేసి వుంటుందని ప్రాథమికంగా పోలీసులు భావి స్తున్నారు. బాలిక మృత దేహాన్ని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలిం చారు. కుమార్తె మృతితో తల్లిదండ్రులు బోరున విలపిస్తు న్నారు. పోతిరెడ్డి పాలెంలో విషాదఛాయలు అలుము కున్నా యి. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పంది స్తూ చిన్నారి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని, ఈ విషయంపై టీటీడి చైర్మన్ కరుణాకర్ రెడ్డితో ఎగ్జిక్యూటివ్ అధికారి ధర్మారెడ్డి తో మాట్లాడామని వారు ఆ కుటుంబానికి టీటీడీ తరపున ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారని ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొ న్నారు. అయితే ఆ చిన్నారి మృతి విషయంపై సమగ్రంగా సంబంధిత అధికారులు విచారణ జరపాలని అవసరమైన చిన్నారి తల్లి దండ్రులను కూడా విచారిం చాలని అధికా రులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా టీటీడీ అధి కారులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కోరారు.

భక్తులకు రుచికరమైన భోజనం వడ్డించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలం లోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంకు వచ్చే భక్తులకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డిం చాలని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీ ధర్ రెడ్డి అన్నారు. శనివారం మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అన్నదానంను స్వయంగా పరిశీలిం చి పర్యవేక్షిం చారు. భోజనం నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. భక్తులను స్వామి అని పిలవాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం లడ్డు కౌంటర్, కేశఖండనశాల, గోశాలను పరిశీలించారు. అనంతరం ఆలయం లోని పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విషయం ఏమిటంటే ఎమ్మెల్యే గా కాకుండా సామాన్య భక్తుడిలా ఉదయం 7.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్నదానంలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణా ధికారి కె బి శ్రీనివాసరావు, నాయకులు పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వ ర్లు, ఇంటూరి హరిబాబు, యాళ్ల శివకుమార్ రెడ్డి, అనుమోలు వెంకటస్వామి ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నారాయణ, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆదాయం రూ.10,84,729

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు తీర్చు కొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశా రు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవ స్థానంకు 10,84,729 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ. 9,300 రూపాయలు, కుంకు మార్చన ద్వారా రూ. 29,240, తలనీలాల ద్వారా రూ.47,825 రూ, వాహ న పూజల ద్వారా 6,120రూ,ప్రత్యేక దర్శనం ద్వారా 3,31,700 రూపాయలు, స్థల పురాణం ద్వారా రూ.1,040, రూము అద్దెలు ద్వారా రూ.30,040, కవర్లు ద్వారా 10,800 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,03,290 , అన్న ప్రసాదాలద్వారా 3,83,258 రూపాయలు, ఇతర విరాళాలు రూ. 32,116 రూపాయలు మొత్తం10,84,729 రూపా యలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

అన్నమాచార్య పాటల అర్థం, ఆలాపన, అభినయం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: అన్నమాచార్య 500 సంవత్సరాల క్రితమే మానవాళి అంతా ఒకటే కులాలు, మతం అని తేదాలు ఉండకూడదు అనే విషయాన్ని వెల్లడించిన తొలి తెలుగు వాగ్గేయకారుడు అని శ్వేత మాజీ సంచాలకులు భూమన్ అన్నారు . నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ వద్దగల అన్నమాచార్య విగ్రహం వద్ద శనివారం తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సిటీకి చెందిన ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి సహకారంతో అన్నమయ్య సంకీర్తనల అర్థం- ఆలాపన అభినయం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య పాడిన పాటలు ఆయనే రచించి పాడినవి ఎవరైతే తన స్వయంగా పాటలు రచించి పాడుతారో వారిని వాగ్గేయకారుడు అని అంటారు. 500 సంవత్సరాల క్రితం అన్నమయ్య అయితే ఇటీవలనే మృతి చెందినటువంటి గద్దర్ కూడా వాగ్గేయకారుడే . 500 సంవత్సరాల క్రితమే అన్నమయ్య కుల మతాలు వాటి వల్ల జరిగే అనర్థాలు వంటివన్నీ ఎన్నో విషయాలను తన గేయాల ద్వారా ప్రజలకు వినిపించి వ్యక్తి అయితే అటువంటి అన్నమా చార్యస కీర్తనలు వేలాది కీర్తనలు ఇంకా ప్రాసెస్ చర్యల్లోకి రాకపోవడం చాలా బాధా కరమని భూమన్ అన్నారు. ఇది ఏమైనా ఈరోజు నెల్లూరులో అన్నమయ్య పాట దానికి నృత్య అభినయం ఆ పాట అర్థాన్ని తెలియచేసే ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ కమిటీ ముఖ్య సమన్వయకర్త లాయర్ వారపత్రిక సంగ్రహకులు తుంగ శివప్రభాత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నానని భూమన్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు నెల్లూరు వాసి అయిన కొప్ర సరస్వతి ప్రసాద్ గానం చేయగా దానికి అభినయం నెల్లూరు గురుకృప కళాక్షేత్ర విద్యార్థులు చేస్తున్నటువంటి నాట్యారాధన సూపర్ నువ్వు ప్రత్యేకంగా ఆకర్షించింది. తొలిత అన్నమయ్య సర్కిల్ లోని అన్నమయ్య విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించి నెల్లూరు నగరంకు చెందిన స్థానిక కళాకారుల అన్నమ య్య కీర్తన ఆలపిస్తూ నగర లో సంకీర్తన కార్యక్రమం చేసుకుంటూ సభా స్థలమైన పివిఆర్ కళ్యాణ మండపం వరకు సాగింది. ఈ కార్యక్రమాన్ని తుంగశివప్రభాత్ రెడ్డి వీరిశెట్టి హజరత్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్, సిహెచ్ పెంచల్ రెడ్డి, ఎన్ బలరాం నాయుడు, దండమూడి హేమంత్ కుమార్, టి మోహన్ రాజ్, సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నిర్వహించారు సభా నంతరం కార్యక్రమానికి విచ్చేసిన కళాకారులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను నిర్వహణ కమిటీ అందజేసింది

మహిళా లోకానికి వరం మహాశక్తి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళా లోకానికి వరం మహాశక్తి ఒక వరమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. టిడిపి ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'మహాశక్తి' కార్యక్ర మంలో భాగంగా శనివారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 9, 45, 46, 52, 53, 54, డివిజన్ లలో ఇంటింటికి తిరిగి మహిళలకు టీడీపీ ప్రవేశపె డుతున్న పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మహిళా లోకానికి మహాశక్తి ఒక వరమని, ఇది మహిళలంతా జై కొట్టే పథకమన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ చంద్రబాబు అమలు చేయబోయే 'మహాశక్తి' కార్యక్రమం పేద, మధ్య తరగతి మహిళల జీవితాల్లో వెలుగు నింపనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిటిసత్య, పుట్టఅజయ్, కువ్వరపూ బాలాజీ, జహీర్, కొకు మహేంద్ర రెడ్డి, జనపాల సుధీర్, వెంకయ్యయాదవ్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ కొలుపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో శనివారం, ఆదివారం యాదవుల కులదైవమైన గంగమ్మ తల్లి కొలుపు (జాతర)ను శనివారం వైభవంగా నిర్వహించా రు. గంగ పెట్టి ఊరేగిం పులో వీరతాళ్లతో ఉత్సా హంగా మేళతాళాల మ ధ్య, తప్పెట్ల వాయిద్యా లతో మిరిమిట్లు కొలిపే బా ణా సంచాలతో గంగ మ్మ గుడి వరకు యువత డ్యాన్సుల్లో ఉత్సాహంగా చేరు తా రు. ఆదివారం గంగమ్మ తల్లికి పొంగళ్లు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

వీరుల త్యాగాల స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కృషిచేయాలి: సర్పంచ్‌లు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: నాభూమి-నాదేశం కార్యక్రమంలో భాగంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమర యోధు లను స్మరించుకొని దేశం కోసం పునరంకితమవుదామని సర్పంచ్‌లు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండ లంలోని చుండి, ఉప్పలపాడు, పోకూరు, కళవల్ల, నూకవరం గ్రామాలలోని సచివాలయ ఆవరణలో మనమట్టి-మనదేశం కార్యక్రమం కింద మట్టికి నమస్సులు-వీరులకు వందనం శిలా ఫలకాన్ని సర్పంచ్‌లు ఇరుపని సతీష్, వింజం వెంకటేశ్వర్లు, పత్రి కనక రత్నం, దుగ్గిరాల రాఘవ, ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, స్థానిక ప్రజా ప్రతి నిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, నాయ కులు అధి కారులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా గత ఏడాది హర్‌గర్ తిరంగా కార్యక్రమం చేపట్టి ప్రతి ఇంటిపై మువ్వ న్నెల జెండాను ఎగుర వేశామన్నారు. అమృత్ సరోవర్‌తో గ్రామాల్లో చెరువుగట్ల అభివృద్ధి మొక్కలు నాటే కార్యక్ర మాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ ఏడా ది నాభూమి-నాదేశం పేరిట ఈ కార్యక్ర మాలను నిర్వహిస్తు న్నా మన్నారు. ఈ కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీ లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. స్వాతంత్ర్య దేశంలో ఎందరో మహనీయుల త్యాగఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రజలందరిలో దేశభక్తిని మరింత పెంపొం దించేందుకు నామట్టి-నాదేశం కార్యక్రమం చేపట్టా మన్నారు. భారతదేశంలో జన్మించడం మన అదృష్ట మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, ఎంపీటీసీ చౌడ బోయిన యానాది, నాయకులు ఇరుపని అంజయ్య, పత్రి జగదీష్, అత్తోట చెన్నయ్య, లింగాబత్తిన మాల్యాద్రి స్వర్ణ మాలకొండయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

27న గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కవి రచయిత ప్రజా వాగ్గేయ కారుడు గద్దర్ మరణం ప్రగతిశీల ప్రజాస్వామ్య ఉద్యమా లకు ఎంతో ఆవేదనను మిగిల్చింది. భారత దేశ విప్లవ దళిత బహుజన సామాజిక సాహిత్య సాంస్కృతిక అంశాలు గద్దర్ జీవితం లో భాగంగా పెనవేసుకున్న బంధాలను కొనసాగించాల్సిన అవశ్య కతను స్మరిస్తూ సంస్మరణ సభను ఈనెల 27వతేదీన కందుకూరు పట్టణంలో జరపాలని ఈ రోజు కందుకూరు సీపీఐ కార్యా లయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రజాకవులు, కళాకారులు, ప్రజా వాగ్గేయ కారులు పాల్గొన్ననున్నారు. గద్దర్ జీవితంలో బాధిత ప్రజల కోసం రాసిన రాత, ఆడిన ఆట, పాడిన పాటను మననం చేసుకుంటూ ఈ సంస్మరణ సభను జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజా స్వామికవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక కర్షక సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థుల సంఘాలు, సాహిత్య సాంస్కృతిక సంస్థలు వామపక్ష, విప్లవ, దళిత, బహుజన పార్టీలు పాల్గొని జయప్రదం చేయాలని మనవి చేస్తున్నామన్నారు. ఈ సన్నాహక సమావేశంలో పాలేటికోటేశ్వరరావు, గేరా చిరంజీవి, కళ్లగుంట మోహనరావు, బి.వెంకటేశ్వర్లు (బివి) యస్.కే గౌస్, బూసి సురేష్, రావినూతల ముత్తు, గాంధ్లహరిప్రసాద్, బి.వి. రమణ, పల్నాటి చెన్నయ్య, సూర్య నారాయణ, సుబానీ, టీచర్ సూర్యం పొనుగోటి ప్రభాకర్, దాసరి మల్లిఖార్జున,శరత్ ,డి.మల్లీ న్యాయవాదులు డి.మాధవరావు (చార్వాక), యస్.పవన్ కుమార్, ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారంపై తీరు మారకపోతే కార్పొరేషన్, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని సీపీఎం నాయ కులు హెచ్చరించారు. నెల్లూరు సిటీ నియో జకవర్గ పరిధిలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సిపిఎం ప్రజా పోరుయాత్ర 7వ రోజు 16వ డివిజన్ పరిధిలోని గుర్రాల మడుగు సంఘం, ఆదిత్య నగర్, బాలాజీ నగర్, రాంజీ నగర్, చిల్డ్రన్స్ పార్క్ ఏరియాలలో పాదయాత్ర సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు సమస్య పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తమ నిర్లక్ష్య వైఖరి వీడాలని లేని పక్షంలో కార్పొరేషన్, కలెక్టర్ కార్యాల యాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, కార్యదర్శి వర్గ సభ్యులు జీనాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి.పి సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కత్తిపద్మ, పి.వేణు పా ల్గొన్నారు.

కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న ప్రతి కార్యకర్తనూ గుర్తుపెట్టుకుంటా..

- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న ప్రతి కార్యకర్తనూ గుర్తుపెట్టు కుంటా నని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొ న్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూ రు, ఉప్పుటూరు గ్రామాలలో మహాశక్తి చైతన్య రథయాత్ర పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, తాళ్లపాక అనురాధ ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఏపీలో అభివృద్ధి సంక్షేమం జరుగుతుంద న్నారు. తాను ఏకార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులు తీసుకొని ఆ కార్యక్రమాన్ని పారంభించటం తనకు అలవాటు అని, మీ ఆశీర్వాదం కోసం కందమూరు ఉప్పుటూరు గ్రామాలకి వచ్చానని తెలిపారు. మళ్లీ 2024లో తనను శాసన సభ్యుడిగా ఆశీర్వదించాలని కోరారు. తాను కష్టాల్లో ఉన్న వేళ తనకు అండగా నిలబడి ఇంత పెద్దఎత్తున కందమూరు, ఉప్పుటూరు గ్రామాల మహిళలు వచ్చి ఆశీర్వదించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు చిన్నపెంచల నాయుడు, చెరుకూరు పెద పెంచల నాయుడు, పెంచలరెడ్డి, సింహాద్రినాయుడు, చేవూరు మధు, గాలి ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, మహేష్, సునీల్, చైతన్య, ఆర్.పెంచలయ్య, రామయ్య, పెంచలయ్య రాపూరు పెంచలయ్య, రాపూరు పెంచల్ బాబు, అచ్చి రామయ్య, రాపూరు వెంకటకృష్ణయ్య బెల్లం కొండ మురళి, రాపూరు అంకయ్య, గిరి వెంకటరమణయ్య, తానికొండ వెంకటేశ్వర్లు, తానికొండ వేణు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి: మాజీ మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 54, 52, 47 డివిజన్‌లో పర్యటించిన మాజీ మంత్రి నారా యణ నెల్లూరు నగరంలో శనివారం జరిగిన మహా శక్తిలో భాగంగా పొంగూరు నారాయణ 54,52,47 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లలోని స్థాని క టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు ఆయ నకి ఘన స్వాగతం పలికారు. ముందుగా 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డి కాలనీలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో నారాయణ పాల్గొని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మహిళల కోసం ప్రవేశ పెట్టనున్న సంక్షేమ పథకాలు వివరించారు. అక్కడి నుంచి 52వ డివిజన్ రంగనాయ కులపేటకు చేరుకున్నారు. శ్రీ తల్పగిరి రంగనాథస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలిపారు. చివరగా 47వ డివిజన్ గుప్తాపార్క్ లో మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. స్థానిక శివాలయంలో పరమే శ్వరుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నారాయణకి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు వారికి కోసం అనేక పథకాలు తీసుకువస్తున్నారని మాజీ మంత్రి నారాయణ తెలిపారు. నగరాభివృద్ధి ఏ ప్రభుత్వం హయాంలో జరిగిందో ప్రజలం దరూ ఆలోచించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవా లన్నారు. ప్రజలందరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, మీ అమూల్య ఓటు హక్కును వినియోగించి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, పా ల్గొన్నారు.

రాపూరు టౌన్ సచివాలయంలో సిబ్బంది కొరత

- డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ లేరు
-పథకాలు అందేదెలా?

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు టౌన్ సచివాలయం బిట్ -1 లో డిజిటల్ అసిస్టెంట్ 6 నెలలు సెలవు లో ఉండటం, వెల్ఫేర్ అసిస్టెంట్ డెప్యూటేషన్ మీద ట్రాన్స్‌ఫర్ అయి ఉండడం తో ఇంచార్జి లు కూడా లేకపోవ డం తో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి అందించే గవర్న మెంట్ పథకాలు అర్హత గల వారికి సరిగా అందడం లేదు. డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆ యా పథకాల కు చెందిన అర్హత ఉన్న లబ్ధిదారుల పేర్లు కంప్యూ టర్ లో ఎంటర్ చెయ్యాల్సి వుంది. ఈ నెలలో వైస్సార్ చేయూత పథకం మొదలైనవి రాపూరు టౌన్ ప్రజలకు అర్హత గల వారికి ప్రభుత్వ పథకాలు అందాలన్న ముందు అధికారులు రాపూరు టౌన్ సచివాలయం బిట్ -1 లో ఇంచార్జి డిజిటల్ అసిస్టెంట్, ఇంచార్జి వెల్ఫేర్ అసిస్టెంట్ లను నియమించే చర్యలు మండల ఎంపీడీఓ చర్యలు తీసుకోవాలని అర్బ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనబి నెల్లూరు కలెక్టర్‌ని కోరుతున్నారు.

రాక్షస పాలననుసాగనంపుదాం: టిడిపి

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలోని బొల్లినేని క్యాంపు కార్యాలయం లో టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాక్షస, దుర్మార్గ పాలనను సాగనంపుదామని అన్నారు. ఎన్నికలు ఏ సమయంలోనైనా రావచ్చని దానికి టిడిపి నాయకులు క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇంచార్జ్లు, బూత్ ఇంచార్జ్లు ఓటర్ల లిస్టులపై జాగ్రత్త వహించా లన్నారు. దొంగ ఓట్లు చేరకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచుల బాబుయాదవ్, పరిశీలకులు హరి క్రిష్ణ,మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణా రెడ్డి,బి. రామారావు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు నగర నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నేటి ఉదయం 8 గంటల నుండి నెల్లూరు నగరంలో నగర శాసన సభ్యులు డాక్టర్ పిఅనీల్ కుమార్ ఆధ్వర్యంలో డయేరియాకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని నెల్లూరు నగర ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. 3,4,5 డివిజన్లకు సంబంధించి జాకీర్ హుస్సేన్ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో 6,7,8 డివిజన్లకు సంబం ధించి నవాబుపేటతోట బడిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో, 9,10, 11 డివిజన్లకు సంబంధించి రామచంద్రాపురం అంబేద్కర్ బొమ్మ వద్ద గల అర్బన్ హెల్త్ సెంటరులో, 39,40 డివిజన్లకు సంబం ధించి మూలాపేట ఈఎస్ఆర్ఎంహై స్కూల్లోని అర్బన్‌హెల్త్ సెంటర్ లో 47,49 డివిజన్లకు సంబంధించి గుప్తా పార్కు వద్ద గల సిటీ స్కూల్‌లో, 50,51, 52 డివిజన్లకు సంబంధించి రంగనాయ కులపేట లోని పిఎంఆర్ స్కూలులో, 53,54 డివిజన్లకు సంబం ధించి వెంకటేశ్వరపురంలోని మునిసిపల్ హైస్కూలులో ఈ హెల్త్ కేబుల్ నిర్వహించనున్నారని, ఆయా ప్రాంతాల ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్లకు చూపించుకొని తగు జాగ్రత్తలు తీసు కోవా లని నెల్లూరు నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో కోరారు.

కనుపూరు చెరువు మట్టి తవ్వకాల వెనుక భారీ కుంభకోణం

- మంత్రి కాకాణి కనుసన్నల్లోనే నిత్యం వందలాది టిప్పర్లతో మట్టి దందా
- ఓ టిప్పర్ ప్రమాదంను టీడీపీకి ఆపాదించారు.
- సీబీఐ విచారణ జరిపిస్తే మట్టి దొంగలెవరో బహిర్గతం
- రైతుల పేరుతో దరఖాస్తు చేసిన వారి వివరాలు అడిగితే అధికారుల్లో భయాందోళన
- టీడీపీ నాయకులు వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద మీడియాతో సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ నేతలు బొమ్మి సురేంద్ర, రాపూరు రాధాకృష్ణమనాయుడు, గుమ్మడి రాజాయాదవ్ మాట్లాడుతూ మట్టి తవ్వకాలకు వచ్చిన దరఖాస్తులు, ఇచ్చిన అనుమతుల వివరాలను బయటపెట్టాలని ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈలను టీడీపీ నేతలు నిలదీస్తే టీడీపీ నాయకుల ప్రశ్నలకు ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ నీళ్లు నములు తున్నారని తెలిపారు. సాయంత్రానికి వివరాలు ఇస్తామని చెప్పి అధికారులు పత్తాలేకుండా పోయారన్నారు. కనుపూరుచెరువులో మట్టి తవ్వకా లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు, ఇచ్చిన అను మతుల వివరా లను బయటపెట్టాలని అధికారులను కోరా మని, సాయంత్రం 4 గంటలకు వివరాలన్నీ ఇస్తానని నమ్మించిన ఇరిగేషన్ ఈఈ 3.50 గంటలకే కార్యాలయానికి తాళం వేసుకుని వెళ్లిపోయారన్నారు. మట్టి అనుమతులకు సంబం ధించి న వివరాలను కోరితేనే అధికారులు వణికిపోతున్నారని, ఎక్కడి నుంచో వచ్చిన ఒత్తిళ్లకు లొంగిపోయి సమాచారం ఇవ్వలేక మాయమాటలు చెప్పి పారిపోయారన్నారు. రాజకీ య అండతోనే కనుపూరు చెరువులో మట్టిదందా కొనసాగిస్తున్నారని, ఇప్పటికే సుమారు 15 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని దోచే శారన్నారు. 4 నెలలుగా కనుపూరు చెరువులో మట్టి దందా జరుగుతుంటే ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాకాణి గోవర్ధనరెడ్డి కళ్లు మూసుకు కూర్చున్నారా? అని ప్రశ్నించారు. ఓ టిప్పర్ యాక్సిడెంట్ ను టీడీపీకి ఆపాదించి టీడీపీ నేతలే తవ్వ కాలు జరుపుతున్నారని చెప్పడానికి వైసీపీ నేతలకు సిగ్గుందా?' అని ప్రశ్నించారు. దొంగలే దొంగ దొంగ అంటూ బ్యానర్లు పట్టుకుని ఊరేగడం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి అనుచరులు మట్టి తోలు కుంటుంటే ఆపలేని అసమర్థ పరిస్థితుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నాడా? సర్వేపల్లిలో ఎమ్మెల్యే , మంత్రి ఎవరు? అనుమతులు ఎవరు చెబితే ఇస్తున్నా రు? నిత్యం సాయంత్రానికి కాకాణి ఇంటికి మట్టి కలెక్షన్లు చేరుతున్నాయన్నారు. కాకాణికి కప్పం కట్టేవారు తప్ప మిగిలిన వైసీపీ నేతలకు తట్ట మట్టి ఎత్తే దమ్ము లేదన్నారు. కనుపూరు చెరువులో మట్టి తవ్వకాలు ఆపాలని నాలుగు నెలలుగా టీడీపీ నాయకులు తిరగని కార్యాలయం లేదని సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేరుగా చెరువులోకి వెళ్లి తవ్వకాలను అడ్డుకు న్నార న్నారు. కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. తహశీల్దారు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు స్పందనలో ఫిర్యాదు చేసినా మట్టి తవ్వ కా లను ఆపేవారు కరువయ్యా రన్నా రు. రైతులు తమ పొలాల్లోని మట్టిని ఇళ్లకు తోలుకుంటేనే కేసులు పెట్టే అధికారులకు కనుపూరు చెరువులో సాగుతున్న దందా కనిపించడం లేదా? ఇష్టా రాజ్యంగా వందల టిప్పర్లతో రేయింబ వళ్లు మట్టి తవ్వకాలు జరిపి శతాబ్దాల చరిత్ర కలిగిన కనుపూరు చెరువును నాశనం చేసేశారన్నారు. కనుపూరు చెరువు మట్టి తవ్వకాలతో వందల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. మంత్రి గా ఉన్న కాకాణి సీబీఐ విచారణ జరిపించి మట్టి దొంగలెవరో తేల్చాలని వారు డిమాండ్ చేశారు.



సార్వత్రిక ఎన్నికల్లో జనసేన విజయం ఖాయం

-జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన అభ్యర్థులు విజయం సాధించడం తధ్యమని జన సేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. నెలూ రు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో 9వ డివిజన్ నవాబ్ పేట వద్ద నుంచి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి గత ఎన్నికల్లో అనేక కల్లబొల్లి హామీలను ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. ఆ హామీ లను పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా, ప్రజలపై మోయలేని భారాలను ధరలు రూపంలో పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లులు చూస్తే సామాన్యుడికి షాక్ తగిలేటట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ అవినీతి అక్రమాలతో పాటు, అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి చమర గీతం పాడాలని విమర్శించారు. అనంతరం జనసేన పార్టీ కరపత్రాలను ఆ డివిజన్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు సుందర రామిరెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్. ఆలియా, శ్రీకాంత్ , అనుదీప్, సాయి, కరీం, కంతర్, వీర మహిళలు పాల్గొన్నారు.